# పదవ తరగతి మాదిరి ప్రశ్న పత్రం, జూలై-2020

## తెలుగు పేపర్-I & II

(ప్రథమ భాష)

సమయం : 3 గం. 15 ని॥ గరిష్ఠ మార్కులు : 100

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్న పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్న పత్రము చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 3 గం॥ సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానములు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

### విభాగము-I — 32 మార్కులు

**I. అవగాహన-ప్రతిస్పందన (32 మార్కులు)**

**కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** 1 × 8 = 8 మా.

1. "ఆ-యేమీ ? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా ? యేహైందవుడైన నీ గతి నమర్యాదన్ బ్రవర్తించునే ?
మా యాజ్ఞన్ గమనింపవో ? జయమదోన్మాదంబునన్ రేఁగి, నీ
యాయుస్సూత్రము లీవ త్రుంచుకొనెదో ? యౌద్ధత్య మోర్వన్‌జుమీ"

(లేదా)

వేద పురాణశాస్త్ర పదవీ నదవీయసియైనపెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మని పిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లుఘల్లునన్

**కింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.** 1 × 8 = 8 మా.

2. నీరము తప్త లోహమున ..............................................
..............................................................
..............................................................
...................................................... గొల్చువారికిన్.

(లేదా)

తన చూపంబుధి మీఁదఁ జాచి ...........................................

...........................................................................

...........................................................................

........................................................ లంఘించుచోన్.

**3. రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుసక్రమంలో రాయండి.** 8 మా.

అ) మిథిలానగర సమీపానికి చేరుకున్నారు విశ్వామిత్ర రామలక్ష్మణులు.

ఆ) దేవతలందరూ బ్రహ్మను చేరి తమ గోడు వెళ్ళబోసుకున్నారు.

ఇ) ఓటమినంగీకరించిన పరశురాముడు తక్షణమే మహేంద్ర పర్వతానికి వెళ్ళిపోయాడు.

ఈ) తాటకవధతో దుష్టసంహారానికి పూనుకొన్నాడు రాముడు.

**4. కింది అపరిచిత గద్యాన్ని (ప్రకటనను) చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 8 మా.

అ) **కరోనా భూతాన్ని తరుముదాం - భరోసా గల జీవితాన్ని గడుపుదాం**

ప్రజలందరికీ విజ్ఞప్తి !

చైనా దేశంలో పుట్టి ప్రపంచాకంతా విస్తరించిన మహమ్మారి కరోనా వైరస్. దీనికి ఇంతవరకు టీకా మందును కనుగొనలేదు. వృద్ధుల మీద దీని ప్రభావం ఎక్కువగా ఉంటోంది. ఇది తుమ్ము, దగ్గుల ద్వారా, కరచాలనాల ద్వారా వేగంగా వ్యాపిస్తుంది. ఏదైనా వస్తువును ముట్టుకునేముందు, ముట్టుకున్న తరువాత, చేతులను శానిటైజర్‌తో బాగా శుభ్రం చేసుకోవాలి. అలా చేస్తే ఇది మీ దరికి రాదు. కరచాలనాలు ఇవ్వకపోవడం, భౌతికదూరం పాటించడం, మాస్కులను ధరించడం, ప్రభుత్వ ఆదేశాలను తప్పకపాటిస్తూ బయట ఎక్కువగా తిరగకుండా, ఇంట్లోనే ఉండడం మొదలగు నియమాలు పాటించడం ద్వారా కరోనా వ్యాప్తిని అడ్డుకోవచ్చు.

కనుక, ప్రజారోగ్య శాఖవారి సూచనలను అనుసరించి నడుచుకొంటూ, కరోనా వైరస్ నిర్మూలనకు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

**స్థలం :** అమరావతి ప్రజారోగ్యశాఖ

**తేది :** 25.03.2020 ఆంధ్రప్రదేశ్

**ప్రశ్నలు :**

అ) కరోనా వైరస్ ఏ దేశంలో పుట్టింది ?

ఆ) కరోనా వైరస్ ప్రభావం ఎవరి మీద ఎక్కువగా ఉంటోంది ?

ఇ) ఈ ప్రకటన జారీచేసింది ఎవరు ?

ఈ) ఈ ప్రకటన ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## విభాగము-II

**II. వ్యక్తీకరణ-సృజనాత్మకత (36 మార్కులు)** **36 మార్కులు**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3 × 4 = 12 మా.**

5. 'మాణిక్యవీణ' పాఠ్యభాగ కవి విద్వాన్ విశ్వం గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

6. 'వ్యాసం' ప్రక్రియను వివరించండి.

7. 'భరతుడు' పాత్ర స్వభావం రాయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **3 × 8 = 24 మా.**

8. 'గోరంత దీపాలు' కథానికలోని వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధాన్ని, అనురాగాన్ని, సొంతమాటల్లో వివరించండి.

**(లేదా)**

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.

9. వాలి సుగ్రీవుల విరోధానికి కారణాలు వివరించండి.

**(లేదా)**

మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం "రామాయణం" – దీని ప్రాశస్త్యాన్ని గురించి రాయండి.

10. పేదలకు దానం చేయటం వల్ల మనం పొందే మేలును గురించి తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

మహిళల పట్ల చూపుతున్న వివక్షలను, వారి మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ, మహిళలందరూ ధైర్యంతో మెలగాలని తెలియజేసేలా ఒక కరపత్రం తయారుచేయండి.

## విభాగము-III

**32 మార్కులు**

**III. భాషాంశాలు (32 మార్కులు)**

11. "దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి" ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి.

**1 × 2 = 2 మా.**

12. **కింది పద్యపాదానికి గుర్తించి, గణవిభజన చేసి ఏ పద్యపాదమో రాయండి.** **1 × 2 = 2 మా.**

వెన్నెల వెల్లి పాల్కడలి వ్రేకదనంబునఁ బేర్చి దిక్కులన్

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

13. అ) ఉపాధ్యాయునికి చేరువలో ఉంటే విజ్ఞానం పెరుగుతుంది.

**(గీత గీసిన పదానికి అర్థం రాయండి.)** 1 మా.

ఆ) రుగ్మత లు గలవారు తప్పక చికిత్సలు చేయించుకోవాలి.

**(గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.)** 1 మా.

అ) డబ్బు ఆ) జబ్బు

ఇ) అధికారం ఈ) అవసరం

14. అ) కరోనా కేసుల నిర్ధారణ పరీక్షలలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే గొప్ప ఖ్యాతి గాంచింది.

**(గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి)** 1 మా.

ఆ) పసిడి ధర నిలకడగా ఉండటం లేదు.

**(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించి విడిగా రాయండి)** 1 మా.

అ) పుత్తడి - బంగారం ఆ) పుత్తడి - కంచు

ఇ) పుత్తడి - ఇత్తడి ఈ) పుత్తడి - వెండి

15. అ) అమ్మ బాసలోనే నేను మాట్లాడతాను.

**(గీత గీసిన పదానికి ప్రకృతి రాయండి)** 1 మా.

ఆ) సిరి ఉందని గర్వపడరాదు.

**(గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి)** 1 మా.

అ) సరి ఆ) కేసరి

ఇ) శ్రీ ఈ) సరిసరి

16. అ) పిల్లలు పెద్దల పట్ల గౌరవం కలిగి ఉండాలి.

**(గీత గీసిన పదానికి వికృతిపదం రాయండి)** 1 మా.

ఆ) మంచి పుస్తకం చదవడం వలన జ్ఞానం కలుగుతుంది.

**(గీత గీసిన పదానికి వికృతిపదం గుర్తించి విడిగా రాయండి)** 1 మా.

అ) మస్తకము ఆ) బొత్తము

ఇ) బెత్తము ఈ) పొత్తము

17. మనం ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్త వహించాలి.

**(గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి)** 1 మా.

18. రామ + అయ్య సంధి పదాలను కలిపి రాయండి. 1 మా.

19. శివాజీ యవన పుణ్యాంగనను సత్కరించాడు.

**(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)** 1 మా.

అ) సవర్ణదీర్ఘసంధి ఆ) గుణసంధి

ఇ) ఉత్వసంధి ఈ) ఇత్వసంధి

20. వ్యాసుడు తన శిష్యులతో కలసి గంగానదికి వెళ్ళాడు.

**(గీత గీసిన సమాసపదానికి విగ్రహవాక్యం రాయండి)** 1 మా.

21. సూర్యచంద్రులు మనకు ప్రత్యక్ష దైవాలు.

**(గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి)** 1 మా.

22. కింది పదాలలో ద్విగు సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి.

అ) నాలుగు గీతలు ఆ) స్త్రీ పురుషులు

ఇ) మానవ చరిత ఈ) చంపకవతి పట్టణం 1 మా.

23. తుఫాను పంటపొలాలను నాశనం చేయడంతో రైతుల గుండెలు బరువెక్కాయి.

**ఈ వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి.** 2 మా.

24. 'శ్రీరామరక్ష' ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి. 2 మా.

25. 'పురిటిలోనే సంధికొట్టడం' ఈ జాతీయం ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2 మా.

26. ఇక నాకిక్కడ వసింపఁదగదు

**(ఈ వాక్యానికి సరియైన ఆధునిక భాషాపరివర్తనమును గుర్తించి రాయండి.)** 1 మా.

అ) ఇచ్చోట వసించతగదు ఆ) ఇక నాకు వసించయుక్తం కాదు

ఇ) ఇంక నేనిక్కడ నివసించడం మంచిది కాదు ఈ) ఇక్కడ వసించడం తగిన వాక్యం

27. ప్రజలందరూ భౌతికదూరం పాటిస్తున్నారు.

**ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.** 1 మా.

28. **కింది పదాలలో వ్యతిరేకార్థానిచ్చే క్రియను గుర్తించి రాయండి.** 1 మా.

చదివి, చదవక, చదువుతూ, చదివితే

29. వాల్మీకి రామాయణం రచించెను.

**ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.** 1 మా.

30. జానపదుడు తన మిత్రునికి ఉత్తరం రాశాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మార్చినప్పుడు ఇలా ఉంటుంది.

**జానపదునిచే తన మిత్రునికి ఉత్తరం ......... ఖాళీ పూరించండి.** 1 మా.

31. "మీరు రావద్దు" **ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.** 1 మా.

32. "ఆహా ! ఈ సంగీతం ఎంత వీనులవిందుగా ఉంది."

**ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.** 1 మా.

33. "మీకు శుభం కలుగుగాక" **ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.**

అ) చేదర్థకం ఆ) శత్రర్థకం

ఇ) విధ్యర్థకం ఈ) ఆశీరర్థకం 1 మా.